The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

# గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు దక్కన్

103327

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౬ } శా. శ. ౧౮౫౪ ఆంగీరస నామ సంవత్సర శ్రావణ శు ౧౨ శనివారము 13-8-32 { సంచిక ౭౮

## ఉర్దూ భాషాభివృద్ధి

ఖాజాహాసన్ నిజామిగారి ఉపన్యాసము

(స్వకీయ విలేఖరి)

మాతృభాషయందు గౌరవము లేనివాడు
తన ఆత్మ గౌరవము వదలుకొనినట్టివాడు

మాతృభాషాభివృద్ధికై పాటుపడినవాడు
దేశాభివృద్ధికై పాటుపడువాడు

మంగళవారము (౯-౮-౩౨.)

సాయంత్రము ౫ గంటలకు ఖాజాహాసన్ నిజామిగారు "ఉర్దూ భాషాభివృద్ధి" యను విషయముపై నుపన్యసించిరి. నిజాముకాలేజి హాలంతయు విద్యార్థులచే నిండియుండెను. నవాబు మిర్జాయార్ జంగు బహద్దూరు వారు అధ్యక్షత వహించిరి. నవాబు గారు ఉపన్యాసకులను సభ్యులకు ఎరుకపరచుచు మౌలానా హాసన్ నిజామిగారు చాల ప్రసిద్ధి చెందినట్టి వారనియు, మతవిషయమై ఆధ్యాత్మిక విషయమై చాల కృషిసల్పినట్టి వారనియు తెలిపిరి. తరువాత మౌలానాగారు దేహమస్వస్థతగా నుండుటచే సభ్యుల అనుమతి పైకొని కూర్చొనియే గంభీరముగా నుపన్యసించిరి.

మౌలానా ఖాజాహాసన్ నిజామిగారి

ఉపన్యాసముయొక్క సారాంశము

ఉర్దూభాష పెక్కుచోట్ల పెక్కువిధములుగా వాడబడుచున్నది. ఢిల్లీవారు, వారుమాట్లాడుభాష, లక్నోవారు మాట్లాడువారి భాషకన్న శ్రేష్ఠమైనదని లక్నోవారు తాముమాట్లాడుభాష ఢిల్లీవారి భాషకన్న మిక్కిలి శ్రేష్ఠమైనదని తలంచెదరు. కాని ఇట్లు తలచుటకన్న ఎక్కువభాషాసేవ చేయుటయే ఉత్తమమైనది.

చాలమంది ఉర్దూభాష మహమ్మదీయులదని యు దానిని హిందూదేశమునకు వ్యాపకభాషయగుటకు అర్హతలేదనియు వాదించెదరు. మరికొందరు హిందీభాషయే హిందూదేశమునకు వ్యాపకభాష కావలెననియు ఉర్దూభాషయందలి లోపములు జూప ప్రయత్నింతురు. అట్లే మరికొందరు ఉర్దూభాషాభిమానులు హిందీభాషయందలి లోపముల జూప ప్రయత్నింతురు వీరిరువురు తమ అభిమానమును జూపు భాషలకు ఏమాత్రము సేవజేయువారని తలంపగూడదు. లేనిపోని కలహములను పెంచువారే! కనుక వీరు ఇట్టితప్పు త్రోవలందు పోక తమతమ భాషయందలి స్వాదువు చూపుటకు ప్రయత్నించిన భాషలకు ఎంతోమో మేలుచేసినట్టి వారగుదురు.

ఉర్దూభాష ఏమతమునకుగాని యేశాఖకుగాని చెందినట్టిదికాదు. ఉర్దూభాష సర్వసామాన్యముగా హిందూదేశము నంతటిని చెందినట్టిభాష. గాంధీజీగారు మనదేశము అభివృద్ధికి రావలయునన్న మనందరికిని ఏకభాష యుండవలయునని సెలవిచ్చిరి. వారు చెప్పినవాక్యాలు వాస్తవమైనవి. అంతటితోనే ఉర్దూ హిందీభాషలకు యుద్ధము ప్రారంభమయ్యెను. ఉర్దూ హిందీభాషలకు వాస్తవముగా అంత తారతమ్యము లేదు. కాని ఇప్పుడిప్పుడు పెరిగిపోవుచున్నట్లి కానన్నే యీరెండు భాషలను వదలి వేరె ఇంకొక మూడవభాషయైనట్టి హిందూస్థానీ భాషను మనము అమలులోనికి తెచ్చుకొనిన మనము అభివృద్ధికి రాగలము. ఇది గాంధీజీగారి అభిప్రాయముగూడనై యున్నది. పరదేశస్థులు మనకు ఏకభాషలేదనియు ఏకమతము లేదనియు మనము యేకజాతీయులకు అర్హులము కామనియు, నెక్కువగా హేళనజేయుచున్నారు. కాబట్టి మనమందరితో పాటు తలఎత్తి తిరుగవలయునన్న మనముగూడ త్వరలోనే మన ఏకభాషకై ఎక్కువ పాటుపడవలయును.

ప్రతివాడును తనమాతృభాషాభివృద్ధికై పాటుపడవలయును. మాతృభాషయందు గౌరవము లేనివాడు ఆత్మగౌరవము లేనివాడు మాతృభాషాభివృద్ధికై పాటుపడునట్టి యువకుడు దేశాభివృద్ధికై పాటుపడునట్టివాడే యని నా యభిప్రాయము. ఇప్పుడిప్పుడు యువకులు తమమాతృభాషను మరచిపోయి ఇంగ్లీషుభాషను మిశ్రమముజేసి మాట్లాడుట చాల గౌరవమని తలచెదరు. (కొందరు నవ్వుచు నవ్విరి.) ఇది నవ్వుటకు అర్హతమైనదికాదు ఇది ఏడ్చుటకు అర్హతమైన విషయము. ఈ దురభ్యాసము మనదేశమునందేకాదు తక్కిన ప్రాచ్యదేశములన్నిటియందును కానవచ్చును. ఈ అభ్యాసమును నేను యీజిప్టు, సిరియా, అరేబియా తుర్కిస్థానము లగు అన్ని దేశములందును జూచితిని నాకు ఇంగ్లీషునందుకాని తదితర ఏ పాశ్చాత్య దేశభాషయందుగాని అట్టి భావములేదు. గాంధీజీ అమూల్యభావ మెల్లప్పటికిని పరికింపదగినదై యున్నదని సెలవిచ్చిరి. అట్లే నేనుగూడ నమ్ముచున్నాను కాని అట్లు భాషలు మిశ్రమముజేసి పలుకుటచే మనభాషల నాశనముచేయుటయేగాక అట్లు మిశ్రమము చేయు భాష గూడ అగౌరవము జేసినవారగుదుము. కాన ఇట్టి కల్తీ బుద్ధిని మనము మానివేయవలెను.

మనమిప్పుడు పాశ్చాత్య సంఘర్షణ ... నమ
... పూర్వభావములు మరచిపోవుచున్నాము మ
న వేదాంతము అడుగంటిపోవుచున్నది భగవద్
భక్తియు, పితృభక్తియు మరచిపోవుచున్నాము
మిక్కిలి పూర్వముండినట్టి వస్తువులగూడ
వాడుట మరచిపోవుచున్నాము ఇదంతయు దు
ఃఖభాజనమైన విషయము మనము మన దేశము
లో తయారైనట్టివి మన తాతముత్తాతలు ఎను
చున్నట్టి వస్తువుల వాడుచుండిన మనభాషయం
దు గూడ అభిమానము కలుగును అట్లు వాడుట
మరచిపోయినగాని నామములు మరచిపోవుట
యేగాక భాషయందలి వానికై ఉపయోగింపబ
డు నామములగూడ మరచిన వారమగుదుము.
కాబట్టి మనము అట్లెన్నటికి మరువగూడదు.
మిక్కిలి మన పెద్దలు వాడుకొనుచుండిన
వస్తువులు చాల అగ్గువైనట్టియు, బహుకాలము
న్నట్టివియై యుండెను. కాని ఇప్పుడు వచ్చిన
ట్టి గాజుగ్లాసులు మొదలగునవి మిక్కిలి ప్రియ
మగుటయే కాక పైగా అవలీలగ విరిగిపోయి న
ష్టమును గలిగించుచున్నవి. దానికి ఉదాహరణ
ము మేము నా తాతయొక్క తండ్రి యొ ...
త డిచెంబును కొనియుండెను. దానితో వారి ...
లందరును త్రాగినదేకాక ఇప్పుడు నేనగూడ ...
తృభక్తి కలిగినప్పుడెల్ల నుపయోగించుచున్నాను.
కాబట్టి యువకులైన మీరందరు మీ తాతతం
డ్రుల వేషభాషలను గౌరవింప ప్రయత్నింపవల
యును. అప్పుడు మన భాషలు వృద్ధికి రాగలవు.
యువకులైనట్టి మీరందరును మాతృభాషాభి
వృద్ధికై పాటుపడవలయునని నేను మిమ్ముల ప్రా
ర్థించుచున్నాను.

తరువాత అధ్యక్షులు లేచి వారుగూడ చాల
కాలమునరకు మృదుమధుర కంఠముతో మెల్ల
గ తమ అభిప్రాయముల వెల్లడించిరి. మౌలానా
గారు దెల్పిన విషయములన్నియు మిక్కిలి అలోచ
నార్హములైనవియు, వానిని యువకులు బాగు
గా ఆలోచనచేయవలయునని తెల్పిరి. ఇతరభా
షలనుండి కొన్ని పదములదీసికొని కలుపుట గొ
ప్ప పొరబాటు కాదని తనఅభిప్రాయమును వె
ల్లడించిరి. ఎట్లన మౌలానాగారు స్వతఃగా తన
యుపన్యాసమునందు "అప్పీల్, పాలిటిక్స్, పి
స్టోల్,, మొదలగునవి సుమారు డ
జను పదముల వాడిరి. అందువలన వారిభావములు
విశదముగా తెలిసెనేగాని భాషకు నేలాటిలోప
ము కలుగలేదు. అట్లు తీసికొనక యున్నచో అర్థ
ముకానట్టివియు సనాతనమైనట్టివియునగు అరబ్బీ
పార్సీ భాషాపదముల చేరిదెచ్చి ఉర్దూభాషయం
దు కలిపిన భాషకు ఏలాటిలాభముండదు. భాష
యనునదియొక థర్మామిటర్ వంటిది. ఉష్ణమెట్లె
ట్లు హెచ్చునో థర్మామిటర్ యందుగూడ డిగ్రీలను
హెచ్చు ... అట్లు ఎక్కుచుండును అట్లే
భాషయందుగూడ ఎప్పుడు క్రొత్తక్రొత్త విషయములు వ
చ్చుచుండునో అప్పుడు వానికి అనుగుణ్యముగా
... లేనిచో దానికి వాడుక
తగ్గిపోవును. కాబట్టి మనము తక్కిన భాషలందు
లి పదములను మనలోనికి తీసికొనుచుండవలయు
... క్రొత్త వస్తువుల వాడుట వి
... మీరు వేరు అభిప్రాయముంచు
... ఎట్లన మన పెద్దల కాలములో ఇ
... మోటారులుగాని రైళ్లుగాని వే
... అందుచే ఇ
ట్టి వానిని గూడ మన పెద్దలు ఉపయోగించలేదని ...

# దాసు గారి తమాషా

## రెండవ ప్రకరణము

కొమ్మూరి బాలబ్రహ్మానందము గారికి

నేను గత సం రెండు దినములకు బూర్గము స్వగ్రా
మము నకు వెళ్లియుండుట ... "పేరులేనివారికి ప్రత్యుత్తరము"
నకు సరియగు ప్రత్యుత్తరముల వెంటనే యొసగలేను.
గావున నింతమాత్రమునచే శ్రీనివాసరావు దొంగకాడు.
నిబోటి దొంగలం బట్టి శిక్షించెడి దొర యని యూహిగా నమ్మ
ము ... తగుణ మారన్న సుయ్యోనని నిశ్చయించుకొనుము.

తొలుత నాచే వ్రాయబడిన దాసుగారి తమాషాయను
నామాంతరమునం జెలియు ... తమాష యందంత సం
గ్రహమంతయు ... యాత్మ సాక్షిత్వమున నెరిం
గియుం లజ్జింపక ... ని. ని హితులును, ని మాయకు
లోబడి బహుమతులను ... బహుమతులగు కల్పండి
... కర్త ముతైన ... సంగినధనికులును యింక
... ని భూషావేషముల ... గొప్పంగ క్రమించి గొప్ప
పండిత హరిదాసులం యెంచు పొమ్ములును యిక
ముందు నిన్నెట్టివానినిగాం గలరో యని లోలోం గృశిం
చుచు నిక నెవను ... బొట్టు బోసికొందమని నిశ్చ
యించుకొనక ని ... బింకము నింకను బోషించుకొన
నపుకట్ట యనేక ... శ్లో॥ వివేక ... 
... హారి శాసించినట్లు, యెవ
రెవరి బలములనో, యెవరెవరి మాటలనో నమ్మి వివేకభ్రష్టుడ
వై. చివరకు పిచ్చిపుల్లయ్యగారిమాదిరి ... నెవకల నారయ
కి ని తెలివితేటలం ... పండితులీ యూరలేరని య
నుకొనుచు, ని ... గను ... యదుం
కెల్లడించు ... వివర్ణనజేసి, వెత్తి వెత్తి సిద్ధాంతము
ల ... దప్పం ... లేక నిర్ణయించు నీయల్ప సాహ
సమునకు నేను. ... లగు నాంధ్ర జనులును మిగుల
నాశ్చర్య పడుదు. ... సైదాబాదు తాళ్ల శంకరయ్య
గారికిచ్చిన ... నక్షత్రమాలయను (౨౭) పద్య
ములే గాక ... ములేగాక. యింకను, ని
బాగుగా ... నిచ్చిన నీ వ్యాసమును జూచి యెంత
యో మెచ్చుకొనచున్నారు. "కొట్టికెక్కలేనస్మ స్వర్గము
న కెసుర ... ని యత్నము లగపడుచున్నవి.
"ఒకరు" అని ... ప్రయోగించ కూడదా?
"ఒకడు" అనియే ... తెనా? ఈయచ్చతెనుగు శబ్దమునం
దలి "డు" ప్రథమా విభక్తి యని ని సిద్ధాంతము!
"డు. ము, వు." ... యుదేక్షరములు మాత్రము ప్రథమా
విభక్తియా? (ఉ) ... కాదా? పైగా నవి ప్రథమా
విభక్తి యని ని సిద్ధాంతము. అవి ప్రథమావిభక్తి ప్రత్యయము
లనియు లేక ... ము నీవు చదువలేదా? అచ్చిక మహ
ద్వాచకమగు "ఒకడు" అను శబ్దమునందున్న (డు) నును.
సంస్కృతి మహద్వా... మైన ఆ. అకారాంతపుంలింగ శబ్ద
ములు తత్సమములగా ... నపుడు వ్యాకరణ నియమము చొ
ప్పునం జేర్పంగలసిన ... (అనగా బిందుపూర్వ కదుకర్ణక
ము) నకును. ... గలిసి, దానికి యుపరి ... యపశబ్దోయం
నాస్తి యుప్పు ... "యనునటుల (డు. ము. వు.
లు) ప్రథమా విభక్తి ... నేను వ్యాకరణమున జనుపుకొనలే
దని యెదిరి వారించు ... నన్నెరుగు ... సాహసించుటయే
గాక, మిక్కిలి ... నికివోడు తెలియనివాడవు తెలియన
ట్లుండక, ... "ఇవడు, ముగుడు. నలుగుడు" యని పరి
హాసపు వ్రాతలువ్రాసి, శబ్దశాస్త్రము కష్టించి చదివినటుల
నీ సిద్ధాంతశక్తిని జూపు ... నిన్నెంతయో మెచ్చుకొనవలె
ను. "మొండివాడు ... కన్న నెక్కుడు బలవంతుడ"నునట్టి

---

మౌలానాగారు చెప్పినట్లు మనమెన్నటికిని ఆదా
యమునకు మించి వ్యయము చేయగూడదు.
మౌలానాగారు చెప్పినట్లు మీరందరు భాషాభి
వృద్ధికై పాటుపడెదురని నమ్ముచున్నానని తె
లిపెను. తరువాత రాజాబహద్దర్ నిజామిగారు మ
రల తమ భావములు శదీకరించుటకై యుపన్య
సింప మొదలిడిరి. వారుగూడ నవాబుగారు చె
ప్పినమాటలతో నేకీభవించుచున్నారనియు, తా
ను అట్లు చెప్పలేకపోయినప్పటికిని నవాబుగార
ట్లుచెప్పినందులకు చాల కృతజ్ఞుడననియు, తన ము
ఖ్యఅభిప్రాయము మన మాతృభాషల తక్కిన
పాశ్చాత్యభాషలకు గులాము భాషలగా చేయ
గూడదనియు తన యభిప్రాయమని తెలిపిరి. అం
దరు కృతజ్ఞతా నందనములతో సభ ముగిసెను.

సామెతని యందను సార్థకమయినగాని దీనిబట్టి దీర్ఘముగ విచా
రించిచూడ నీకు కవి ... జ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి
పాదరజలేశములోని శత ... మైనను సోకలేదని
యూహించుచున్నది నీవు ... మొక్క ... శిష్య డివుగా
వని సిద్ధాంతమ ... గలను ... గాలి ... మూ తము
నేర్చుకొందగుటకు గోకై ననల్లువానని తేలుచున్నది

ఒకరు అను ... పేరునకుమారు
ప ... చేవ్రాయ దినదిగా ... పెట్టుకొనలేను
నాసమ్మ ... వారు నా పేరును తెలుసుకొ ... ఇటులు వ్రక
ధిపతి వ్యాసకర్తల నామములం తెలుప నవసరమగు సమయ
మున, (ఒకరు)నియు, ఒక నిలేఖరియు ... స్వకీయ విలేఖరి
యనియు పేరులతో వ్యాసముల ప్రచురించుట యెన్నోపటను
వార్తా పత్రికాధికారుల కొలాచారమైయున్నది. ఎన్నడైనను
వార్తా పత్రికలం జూచుచుండిన యెడ యిట్టి యుక్తులు వ్రాసి వ్రా
సియుండవు. ఇట్లని యొకరికికి లేక (ఒకరు) శబ్దము నాచే
వ్రాయబడినదని యెంచి, యది వ్యాకరణ విరుద్ధమని, యేమో
తెలిసినవానివలె నిందించాదుమనసు ... సంస్కృతాం
ధ్రాంగ్లేయ పండితులును. నరసులును ఉన్నత న్యాయవాదు
లును. వగురు ... కొ ... పంచశాస్త్రిక మాయమునుబోలు
ని వ్యాకరణలక్షణములను బరికించి, ని తెలివితేటలకు సంతసించి,
ప్రత్యుత్తరమునకు తగనివాడవని నిందుగ మిన్నకుండిరని
యూహించుచున్నాను. కిర్తృత్వము నాదిగావున (ఒకరు)
యను సంకేత శబ్దము నాదియు వ్యాసాంతము మను ని విమ
ర్శనాంశములకు నేను కోరినట్లు ప్రత్యుత్తరముల నిచ్చుచున్నా
ను. తరువాత సభా సమాజేశ సమయమున ... తో వాదిం
చువచ్చును. ని "తొలిజన్మల........"యను ఉపమానము నీకే
చక్కగ నన్వయించినదని తెలిసికొనుము.

(డు. ము, వు లు) ప్రథమా విభక్తి యను వ్యాకరణ
సూత్రమును నీ కనినట్లు నేనెరుగక. యా శబ్దశాసనుడు సహిం
ను చదవుకొనలేను. (డు.ము.వు.లు) అను నాలుగు ... 
లును ప్రథమా విభక్తి ప్రత్యయములనియు, వర్ణకములనియు.
మాత్రము మా చార్యులు బోధించిన వ్యాకరణ శాస్త్రమున
చదివియుంటిని. ఏజీ తమ నవీక ... చివరకు వ్యాకరణ శాస్త్ర
వాకనయించుకై నను లేదని (ఒకరు) పదమునకై గల ...
యల్పశోక తెలియుచున్నది. అది యెగాక, అబ్బయనామకు
డు. వెంకయ్య, ... బిరుదాంకితులగు శ్రీ శ్రీ
నా విలికోలను సుబ్బారావు ... వ్యాకరణము అను నీవ్యాసము,
నందు "అబ్బయ్య, వెంకయ్య, సుబ్బడు" వ్యాకరణములని
యేమేమియో నోరు ... మూలనాడితివి, ... 
యు, సరి ... లును, ... లనగు శ్రీ సుబ్బారావుగారిని
(సుబ్బడు) అని ... పాపఫల మెన్నడికైన నను
భవింపక తప్పదు.

"ఒకరు" అను శబ్దమునందలి (రు) సంస్కృత శబ్ద
మునుండి మారిన తత్సమ శబ్దమునం దుపయోగింపబడు ప్రథ
మావిభక్తి ప్రత్యయములలోని (రుక్) కాదని తెలియుము;
ఒకడుయచ్చిక (అచ్చ తెనుగు) పుంలింగమహద్వాచకము ఏకా
ర్థములతో చేరిన. ... (ఒకడు_ఒకరు) (వాడు_
వారు) (వీడు వీరు) (ఎవడు_ఎవరు) (నీవు_మీరు). అను శ
బ్దములలోని (డు.రు) లేక వచన బహువచనముల సూచించి
నను. అచ్చికరూపములందు గౌరవార్థ సూచనగను, పూజ్యా
ర్థ సూచకముగ నుండుటకై ఏకవచనపు (డు) కు మారు
(రు) ప్రయోగము ప్రాచీనము నుండియు నేటివరకు లాక్షణి
య గ్రంథములలోను, ప్రస్తుత కవుల కృతులలోను. గౌరవని
యుల సంభాషణలలోను, మర్యాద నెఱింగిన సొగసరి సంభా
షణలలోను వారు. మీరు. మీరు, ఒకరు, ఒక్కరు, ఎవరని యే
కవచనము నను పయోగించబడుచున్నది. ఉర్దూభా
షలో సహితము (తుమ్_ఆప్) అను రెండును ఏక వచనము
లైనను గౌరవ గౌరవ భేదము లేదా? ఈక్రింద నుదహరిం
చిన నిదర్శనముల జూచుకొనుము

| | |
|---|---|
| ౧ ప్రమదుడు సన్యాసితో మనుచరిత్ర | "మీరే యోగిరల్" |
| ౨ నైషధము_ పుట ౧౭౩ | "ఏకపత్ని వ్రతస్థుడైన మీరేల దమ యంతి నగామించి పోయిరి... మాయింటి వాకిట్లవెంపకొన్నమ్మ తరి యింపగలిగెనో" ... ... |
| ౩ బ్రహ్మశ్రీ, శ్రీ దై కోటీశ్వర దీక్షితులు_కల్పనాతవిమర్శన | "ఒక్కరేచేసిన, సమ్యగ్ కల్పనాత్రవ్యాఖ్యానము లభింపనందువ" |
| ౪ అప్పకవీయము_ పుట_౧౭౬ | తే॥ ఒటైఖండంబునందిరా_నందనుం డు, శివునిచే నంతనొక్కని చేత నొకరు, పడనిరి |
| ౫ బ్ర శ్రీ క్రొత్త సత్తి నారాయణరావుగారు | ... యూహా నొందియుండికొన్ని సార్లొకరికొకరు |
| ౬ బ్ర శ్రీ తిరుపతివేంక టేశ్వరుల గీతము | ౧. ... నౌకరి వ్యాగ యము" ౨ ... జన్మమెత్తిన యెడికగాని ... యుట్రవ్రాత యుండదు |

చాలుగా పై వివరణములు! అని కడపటి [illegible] వేంకటేశ్వరుల [illegible] నమస్కారములనుచు [illegible] ఒకరు శబ్దములయొక్క యర్థ, వచన, భేదములను బాగుగా పరిశీలించి, ఆ మతము వృద్ధికొరకు [illegible] చెలి యుపయోగపడునట్లు అనుదినమును సంస్కృత రూపమున వేయిమార్లు జపించుచుండును. మన జన్మభూమియైనను పవిత్రవిద్య [illegible] నుగాక!

పై వివరణములను రచించిన యొక్క జన్మములకై నను నేను సాధ్యముకాదని నమ్ముదును. ఇకను ఆ సిద్ధాంతమే రూఢియని కట మనిషినమాడినట్లు [illegible] దాసు గారు, [illegible] నందనుగారు, [illegible] సుబ్బారావు గారు, హరిదాసు గారు, బ్రహ్మానందము గారు, [illegible] నీవ్యాకరణ సిద్ధాంత నైపుణ్యమునకు మెచ్చి, బిరుదనామము లను గావించుచు లోకమున వ్యాపింపజేయుచున్నారు. ఎట్లన "నీవు చెప్పినవిద్యయే నిజము" యని చెప్పుచున్నట్లు, మన సభలో నీ బిరుదములనే నేను వృథపుచ్చుకొనలను చింత పలుము

నీ వ్యాసము [illegible] యందున, "శాస్త్రి గారిని వందించుచోటుల మేముసైతము, బుద్ధి, జ్ఞాన మింకెవరు" యనువానిలోని "అన్య" యనునది సమాసమగునో, దాని తాత్పర్య మేమి. "[illegible]" వ్రాసినావు "[illegible]"యను నేకపదమును సమాసముగ గ్రహించితివో, వ్రాసిన యుపాధిక కథ లెంత పవిత్రములై యున్నవో తెలుసుకొనవలెను. [illegible] "ప్రసిద్ధములగు వేలకు వేలగు గ్రంథములగల పదములలో పదములను సమాసమగు" [illegible] గలిగియు నేకపదముగ మరియొక [illegible] సమసించిన గాని సమాసము గాదేరదు. [illegible] "అన్య" సమాసముకాదని యెఱుంగుము. ఇకను దాని ప్రయోగలక్షణము విశ్లేషింపుము, ఉత్తమపురుష మధ్యమ మేము, మధ్యమపురుష మను నిన్నునుటించి ప్రథమపురుష [illegible] నియమ [illegible] శాస్త్రిగారిని [illegible] ము మేము సైతముకై బుద్ధిజెప్పె నుండని" యని వ్రాసిరి. దీని నిపు గ్రహింపలేక లింగములు [illegible] యేమేమో [illegible] నీ తెలివికి తగినట్లు [illegible] శ్రీవారికి [illegible] మేమియో [illegible] కల్పించుకొనుచు [illegible] చెట్టిను [illegible] లక్ష్యములను [illegible] నవ్వుచున్నారు.

నీ పదమూడవగద్యలో [illegible] శబ్దమునియు, తాళమునగా [illegible] యు తాటిచెట్టనియు. తాళపత్ర [illegible] దంపసమకట్టి. [illegible] శాస్త్రులు [illegible] [illegible] మల్లె [illegible] బీగమును, తాటిచెట్టనియు [illegible] ఉరచెడుచేజునపుడు [illegible] యు [illegible] జరిగిన కాలపరిమాణము [illegible] ములుగల తాళశబ్దమునకు తాళమొక్క యను [illegible] నకాటుకగలిగియుండెను [illegible] మునకు వెల్లడించిరి. తాళము అనగా సంస్కృతమున [illegible] దళము. తాటిచెట్టునియు, మహాకాళి [illegible] [illegible] ప్రసిద్ధమైన [illegible] గమనింపుము. [illegible] (ల, ళ) [illegible] ఆధ్యాత్మక [illegible] కాళిదాసునకు, [illegible] దేవకము, [illegible] ములలో [illegible] ప్రాచీనపండితులు [illegible] [illegible]

[illegible] వ్యాకరణ [illegible] యోచింపవలె [illegible] "రాగము తాళము [illegible]" యనునదే [illegible] మాటలచాటుబడి [illegible]

సంగీతవిద్యాసర్వస్వము

శ్లో॥ [illegible] సుల్లభము

[illegible] సంగీత [illegible] గ్రస్తారసాగర [illegible] శుభకరంగు [illegible]

శ్లో॥ హస్త్యశ్వ [illegible] సంయోగి వియోగి చౌంద్ర [illegible]
[illegible] నృకొం [illegible] సంజ॥
అనగా హస్త్యశ్వములయందు సంయోగి వియోగనులు గలిగి దక్షిణాత్మకమను [illegible] యనియు [illegible] యని దాశమ ఎదును

(కవితా శిఖామణి) [illegible] యుపా పాటుకలత కవి సభయున కలదు [illegible] యమ్మహాత పాటునిమనస్సున [illegible] పాదమునకు సాష్టాంగ [illegible] గంజియు [illegible] కవిసార్వభౌములగు వేంకటశాస్త్రి గారియెడల సత్కవి [illegible] గారి యెడలకొక్క బహుప్పరచుకొనవలెనని వారలకు గంజి [illegible] యనుకుల నిచ్చి [illegible] "[illegible] యర్థ్య్రదయను [illegible] తస్స్వ విరుద్ధమ్" అనునట్లు [illegible] నీమనస్సున [illegible] ప్రభావమెల్లకోయుచు [illegible] యనిముఖ్యముగ "కరా వేంకటనారాయణ" యను యున్నది గనుక బ్ర. శ్రీ. వ. వేంకటశాస్త్రిగారు కలియుగము [illegible] వేంకటేశ్వర [illegible] పండిత సన్మతము శ్రీ [illegible] వేంకటేశ్వరులు [illegible] బ్రహ్మశ్రీ [illegible] దాసు గారు సత్కవి [illegible] కలికాలమంత మెత్తబోవు [illegible] స్మరింపుము. ఇంకుకలన నీవు పాపహరము [illegible] సత్యనారాయణ [illegible] గారు రామకృష్ణ [illegible] సమాజమువారికి [illegible] [illegible] పాత్యమునియుగోరుచున్నావా! దీని [illegible] శాస్త్రి [illegible] పండితులలో [illegible] తెలియదా? [illegible] నీవు జెప్పినట్లు [illegible] [illegible] నాలుగును [illegible] దానుజేసినట్లు [illegible] బహుమతులు [illegible] [illegible] వెన్నెముక [illegible] బోధించుచున్నావా? మాయవేసగాయు [illegible] [illegible] ప్రకల్పములను [illegible] మునసంధింపచేయు [illegible] సాముగులను [illegible] కమ్మ [illegible] పండిత [illegible] మాటలుగలిగి [illegible] పాటియగు [illegible] గనువచ్చిను. [illegible] పండితుల [illegible] భేద [illegible] చక్క [illegible] సారనాసుదనై మెలగుము [illegible] నీకాలపురుషుని [illegible] సాధకపడుచుకొను తెలుగుకొనుడు. ఇహపరములనెమును [illegible] పండితసభయందు [illegible] గౌరవము! [illegible] బ్ర. వే. [illegible]

[illegible] శాస్త్రిగారి [illegible] [illegible] కవిత [illegible] శాస్త్రిగారి [illegible] వేంకటశాస్త్రిగారు [illegible] [illegible] శాస్త్రిగారి శిష్యులను [illegible] కృష్ణశాస్త్రి [illegible] (కృష్ణకవి) [illegible] వేంకటశాస్త్రిగారు [illegible] [illegible] విద్యాంసులమయొక్క [illegible] వేంకటశాస్త్రిగారు [illegible]

గు గ్రంథములలో [illegible] శాస్త్రి గా [illegible] రచిస్తున్నారు
గీతము

—॥ [illegible] బ్రహ్మణము [illegible] శక్తి [illegible]
[illegible] యోగ్యుడైవినదిన [illegible]
[illegible] మాత్రమునమ్మక [illegible]
[illegible] సాక్షిగావిద్యము। సర్వము [illegible]

[illegible] నాయందు [illegible] తమగురుం సంస్మరించిరి.

"మూరిషుడు"—

"నేనంతలో నీ నాటకకర్తలకు [illegible] వేంకటేశ్వరు లగుటనకు శ్రీ [illegible] బ్రహ్మ పండితాళిధుల్ను సంస్మరించి [illegible] [illegible]

శా॥ [illegible] పండితుండై [illegible] ప్రఖ్యాత [illegible]
యాశీర్వాదమ మాత్రశిష్యులను విద్యావంతులన్ జేయు [illegible]
[illegible] బ్రహ్మయ్యశాస్త్రి [illegible]
రాశిన్ శ్రీకడియెద్దవాసుమది నారాధింతు నశ్రాంతము॥

అయ్యలు తను సద్గురువులను తన [illegible] గ్రంథమందును [illegible] వేంకటకవులు, [illegible] ఇరువు [illegible] నేను [illegible] నిరా!
మరియు వారిగీతమున

ఉ॥ వందనలెక్క యేనకట! [illegible] గురుపుష్యనిజేసి [illegible] మార్చిచెప్పుడు!

[illegible] తమసహజ [illegible] గురుశిష్యధర్మ [illegible] వేంకటశాస్త్రిగారు [illegible] శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారి [illegible] [illegible] గ్రంథములు [illegible] బ్రహ్మయ్యశాస్త్రిగారి [illegible] నమ్ముదైనను [illegible] గురువు [illegible] పేరును [illegible] చెప్పకొను [illegible] పెద్దలవిషయములను తెలిసి [illegible] వేంకటశాస్త్రి గారు [illegible] మెచ్చుకొని [illegible] వేంకట శాస్త్రిగారు [illegible]

కం॥ [illegible] తోడను [illegible] మాటలు [illegible] శాస్త్రి [illegible] చెప్పుము [illegible]

[illegible] శాస్త్రి గారినిజేసి [illegible] [illegible] శాస్త్రి గారి [illegible] [illegible] శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారి [illegible] [illegible]

[illegible] పండితులవలన [illegible] శ్రీపాద [illegible] గ్రంథము [illegible] [illegible]

[illegible]

# పల్లెటూరి ప్రజల నివేదనము

## ఎలిగందుల

(ఒక విలేఖరి)

### వర్తకుల సమావేశము

ఈనెల 3 వ తేదినాడు స్థానిక వర్తకుల సమావేశము జరిగెను. వర్తక స్వాతంత్ర్యమును గూర్చియు, వర్తక సంఘ స్థాపన వలన గలుగు లాభములను గూర్చియు యుపన్యాసములొసగబడెను. చందాలు వసూలు చెప్పెదరేమోనను భీతిచే సభకు చాల వర్తకులు రాలేదు. చందాలు అడుగరను నమ్మకము గలిగించిన పిమ్మట వర్తకులందరును సభలో పాల్గొనిరి. విద్యను వ్యాపింప జేయుటకై మన ప్రభుత్వము వారు చేయుచున్న గొప్పకృషిని గుఱించియు, రాత్రి పాఠశాలలు గ్రంథాలయములు వీని యుపయోగములను గూర్చియు, కేంద్రసంఘ ప్రచారకులగు శ్రీయుత ఉన్నవ వెం[illegible] రామయ్యగారు గ్రామస్థులకు బోధించిరి.

### స్థానిక స్థితిగతులు

ఈ గ్రామపు జన సంఖ్య 3[illegible] గృహములు [illegible] ప్రైమరి పాఠశాల కలదు. [illegible] మంది విద్యార్థులున్నారు, 2 గురు ఉపాధ్యాయులు దీనికి శాఖగా ఒక అజిహింగ్లపుల పాఠశాల కలదు. దానిలో 30 గురు విద్యార్థులు చదువుచున్నారు. టపాల్ఖానాయును, పోలీసు నాకాయును యున్నవి. గ్రామమున కెంటే గుట్టపైన చక్కని దుర్గము కలదు. గ్రామమునకు తూర్పు భాగమునను్న కోనేరులో పార్శీ భాషయందు ఒక శాసనము గలదు.

---

## కోదుమూరు

(విలేఖరి)

### ప్రజాహిత సమితి ప్రచారము

కోదుమూరు ప్రజాహిత సమితివారు ఆషాఢ మాసము నందు ఖానాపురము, అలీపురము, బసవాపురము వందనము, తిమ్మాపురము మొదలగు గ్రామములకు వెళ్లి ప్రచారము సలిపిరి. వీరి ప్రజా ప్రబోధనార్థమై లాభప్రదమైన యిట్టి కార్యమును సలుపుచుండుట యెంతయు ప్రశంసాపాత్రమై యున్నది. ప్రచారకులలో శ్రీయుతులు లక్ష్మీనరసింహారావుగారు వేంకటేశ్వరరావుగారలు అత్యుత్సాహములో కృషి సలుపుచున్నారు. వీరి కృషి స్తవనీయమై యున్నది.

---

## చవులపల్లి

(ఒక విలేఖరి)

### సేతుసింధీల విజ్ఞాపనము

కరీంనగరము జిల్లా పెద్దపల్లి తాలూకాలో చేరిన చవులపల్లి సేతుసింధీలు కరీంనగరము [illegible] దారిగా క్రింది గుప విజ్ఞప్తిని పంపుకొనిరి.

చవులపల్లి గ్రామములో నలుగురు సేతు సింధీలు నివసించబడి యున్నారు. ఈ గ్రామ గృహ సంఖ్య ([illegible]) జనసంఖ్య ([illegible]) కలదు. వీరికి ప్రతి మనిషికి రు [illegible] చొప్పున మొత్తము రు [illegible] లు లభించుచున్నవి. ఈ మొత్తము కొఱకు వీరికి ఇనాము భూమి లొసంగబడి యున్నవి. ఇది పోలీసు నాకా సలుపగుటచే గాక అధికారుల రాకపోకలు విశేషముగా నుండు గ్రామమగుటచే [illegible] గలవారికి [illegible] చేయుట దొంగలు లేనుట [illegible] మార్గము లేను [illegible] ఇంతేకాక చెరువులు కుంటలు మొదలగువాని రక్షణగూడ వీరి భారముతే చేయుచున్నారు. కాని ప్రభుత్వము వారినుండి వీరికెట్టి యినామేకాని లేక వ[illegible] మొత్తమేకాని యొసగబడుట లేదు. కావున వేతనములలో హెచ్చు చేయుటకును జనాభా ప్రకారము సేతు సింధీలను హెచ్చించుటకును నిరడీలుగా పనిచేయుచున్న వీరి భాగస్థులకు వారి పోషణార్థమై వృత్తి నేర్పాటు చేయుటకును [illegible] కార్యాలయమువారికి సిఫారసు చేయుదురని ప్రార్థన [illegible]

---

## కరీంనగరు

(విలేఖరి)

### వెలమ విద్యార్థుల సభ

షహరేవరు 30 వ తేది సాయంత్రము 5 గంటలకు శ్రీయుత చొక్కారావుగారి యాజమాన్యమున వెలమ బోర్డింగు నందు వెలమ విద్యార్థుల సభ సమావేశమయ్యెను. 40 గురు విద్యార్థులు సభయందు పాల్గొనిరి. ఆంధ్రోద్యమమును గుఱించియు, విద్యార్థి సంఘముల వలన లాభముల గుఱించియు, వుపన్యాసము లొసగబడెను. ఆంధ్ర యువజన సంఘమును పునరుద్ధరించుటకై కృషిసలుపు చున్నారు.

---

## చెన్నూరు

(ఒక విలేఖరి)

### భజన మందిరము

ఈ సంవత్సరము రాబడు పరిపోడు [illegible] ములలో శ్రావణ మాసము మిక్కిలి పావనమైనదని ఈ మాసము నందు ప్రతి శనివారము సోమవారము పర్వ దినములని సమస్త జనులు ఉపవసించియైన, పరిశుద్ధముగా నుండియైన దైవస్మరణచేయుచు భక్తి పథమునందు నడచుచుందురు. ఎల్లరకు విశదమే కావుట్టి ఈ గ్రామములో సర్వార్థమైన కొందరు సాహుకారులును మరికొందరు ఇతర జనులును జనపదయు నిమిత్తము గ్రామాధికారుల యొద్ద సెలవు పుచ్చుకొనిరి. మ॥ రా॥ [illegible] రాంకిషన్‌రావు పట్వారీగారు గ్రామస్థుల భక్తికి సంతసించి తమయింటి, వసను ఇచ్చి దీనిలో [illegible] సలసినదని తెలిపిరి. వారి అనుగ్రహముపై వారి అల్లుడగు వెంకట కిషన్‌రావుగారి అధ్యక్షత క్రింద నిత్యము భజనలు జరిపింపగలందులకు భజన మందిరము ఏర్పాటు చేయబడెను. దానిలో ప్రతి నిత్యము సాయంత్రము 7 ఘంటలు మొదలుకొని రాత్రి [illegible] ఘంటలవరకు భజన సక్రమముగ జరుగుచున్నది.

### ఆత్మహత్య

ఈ గ్రామ నివాసియగు నారాయణ అను 20 సంవత్సరములు వయస్సుగల నొక సాలె యువకుడు 3-11-[illegible] తేది గ్రామము వెలుపల సుమారు (2) మైళ్ల దూరమునందు స్వంతతోట బావిపైనున్న అశ్వత్థ వృక్షమునకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసికొనెను. ఇతడు కొంత కాలము నుండి బీజము నొప్పిచే మిక్కిలి బాధపడుచున్నాడని తెలియుచున్నది. శ్రీయుత [illegible] సా॥ గారికి రిపోర్టు ఇవ్వబడెను. పోలీసువారు హాజరై స్థలమునకు వెళ్ళి శవమును దింపించి విచారించి మరణించినవాని బంధువులకు ఇచ్చివేసిరి.

---

## సికింద్రాబాదు

### సంఘ స్థాపనము

1[illegible] సంవత్సరము ఆగస్టు [illegible] వ తారీఖు సోమవారమునాడు సుమారు [illegible] గంటలకు దక్కను సికింద్రాబాదులో సహస్రాధిక నగలంకరించు [illegible] ప్రముఖులు మేళతాళములతో సుగంధాది ద్రవ్యములను తీసుకొని పూరేగుచు లాలాగుడి దేవాలయములో యున్న ఆవరణములో సమావేశమయి సదాచార నిబంధన పరిషత్" అను పేర యొక సంఘమును స్థాపించి యున్నారు. ఈ సంఘమునకు మూల కారకులయిన శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులవారిచె సుముహూర్త సమయమునకు సంఘస్థాపన గణపతి సరస్వతి లక్ష్మీ పూజలతో ప్రారంభింపబడినది. పూజానంతరము సంఘ కార్యములన్నియు జరుపుటకుగాను యీ క్రింద పేర్కొనబడిన గౌరవాధ్యక్షులు సభ్యులు ఆయా పదవులకు సభవారిచే యేకగ్రీవముగా యెన్నుకొనబడిరి.

సంఘస్థాపకుడు — శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులవారు

అధ్యక్షుడు — దండు అగయ్యగారు

ఉపాధ్యక్షులు:— అమ్మనబోలు వీరన్న శ్రేష్ఠిగారు

" ఘోడుటూరి వీర[illegible] శ్రేష్ఠిగారు

" మునుసాల లక్ష్మయ్య శ్రేష్ఠిగారు

" మాశెట్టి [illegible] శ్రేష్ఠిగారు

" రాయపోలు వేంకట రామసోమయాజులుగారు.

కార్యదర్శులు:— [illegible] వెంకయ్యగారు

" మంచికంటి [illegible]గారు

సహాయ కార్యదర్శులు:— [illegible] నారాయణగారు

" [illegible] రావుగారు

కోశాధిపతి:— ముస్త్యాల సాంబయ్య [illegible]

లెఖ నిమన్యకులు:— (1) [illegible] గారు

" (2) [illegible] ముత్యాలుగారు.

యెన్నిక లయిన తరువాత సభవారందరు ఆ చోట పూజా ద్రవ్యములు [illegible] భజనలతో తీసికొని, ఆదివరకే లాలాగుడి [illegible] అలంకరించి తయారుగా యుంచబడిన సిద్ధ[illegible] లో వుంచిన తరువాత ఆ చోట సమావేశమయిన వారందరికి వేప్పుడి ప్రసాదమును పంచిపెట్టి సభ జయజయ ధ్వానములతో ముగింపబడినది."

[illegible] వెంకయ్య

కార్యదర్శి

సదాచార నిబంధన పరిషత్

---

### తిరువాన్కూరు రాష్ట్రములో నేత పరిశ్రమకు సర్కారువారి ప్రోత్సాహము

[illegible]:— [illegible] తిరువాన్కూరు రాష్ట్రమందలి ప్రజలకు వ్యవసాయము, [illegible] జీవన వృత్తియై యున్నవి. ఇటీవల కొన్ని కాలముక్రిందట వ్యవసాయము, వ్యాపారము రెండును [illegible] పోటీచేతను, ప్రోత్సాహకులు లేకపోవుటచేతను [illegible] దెబ్బతిని [illegible] సర్కారు వ్యవసాయ శాఖవారు [illegible] సంవత్సరములనుండియు వ్యవసాయము నభివృద్ధి [illegible] పాటుపడుచున్నారు, వారి ప్రయత్నములు చాలవరకు [illegible] చెందినవి.

సర్కారు పరిశ్రమ శాఖవారు, వ్యవసాయ శాఖవారు పొందిన జయమును [illegible] చే సర్కారువారు కొన్ని [illegible], కొబ్బరి, నేత పరిశ్రమ, బుట్టలల్లుట, [illegible], లక్క సామానులు చేయుట మొదలగు [illegible] సర్కారువారు ప్రోత్సహింప నిశ్చయించి [illegible] ప్రారంభించిరి.

[illegible], కొబ్బరి [illegible] సెంట్రల్ బ్యాంకులో [illegible] సంఘములో చేర్చబడును. ఈ రెండు పరిశ్రమలు రాష్ట్రములోని నేత పరిశ్రమ కెక్కువ యుపయుక్తముగునని ఊహించబడెను.

ప్రస్తుతము చీరలకు [illegible] తెరలకు మంచి [illegible] ఉన్నదిగనుక, కొబ్బరి పరిశ్రమ స్త్రీల కెక్కువ ఉపయుక్తముగ నుండునని సర్కారువారు [illegible] పడిరి.

### నేత పరిశ్రమ, బుట్ట లల్లికము

ఈ పరిశ్రమకు కావలసిన వస్తువులు రాష్ట్రములో చౌకగాను దొరకును. తిరువాన్కూరు రాష్ట్రములో నిపుణులను పనివాండ్రును కలరు. కనుక ఈ పరిశ్రమను సర్కారువారు స్థాపించుటచే, [illegible] సరిహద్దులు దాటి ప్రపంచమునను ప్రాకును.

కుట్టుపని [illegible] రాష్ట్రములోను, ఇతర ప్రదేశములయందును విశేషముగా [illegible] యున్నవి. గనుక ఈపరిశ్రమయందు స్త్రీ లెక్కువగా పాల్గొనవలెనని సర్కారువారు సూచించుచున్నారు.

[illegible] తిరువాన్కూరులోని [illegible] పాఠశాలలలో ఇదివరకే ప్రారంభించిరి గాని తగు సమర్థులగు పనివాండ్రు లేని కారణమున అవి ఆగిపోయెను. ఇప్పుడా పరిశ్రమను తగు పట్టుదలతో ప్రారంభించవలెను.

లక్క పరిశ్రమ సాగించుటకు స్వల్ప మూలధనము చాలును. కలప విశేషముగా దొరకు తిరువాన్కూరువంటి ప్రదేశములలో ఈ పరిశ్రమ సులభముగా జయము గాంచును. లక్కసామానులు ప్రజలు విశేషముగా వాడుదురు గనుక ఈ పరిశ్రమ నభివృద్ధి [illegible] గాక, దీని వలన గవర్నమెంటు వారికి రాబడి వచ్చునని [illegible] తలంచిరి.

తిరువాన్కూరు రాష్ట్రములోని ప్రజలు చేతితో తయారుచేసిన వస్తువులు కొనుటకును, వాటిని ప్రదర్శించుటకును, గవర్నమెంటువారు [illegible] శాలను నెలకొల్పిరి. [illegible] మైసూరు హైదరాబాదు [illegible] లోని [illegible] పని పరిశ్రమ శాలలను [illegible] చున్నది. ఇది [illegible] దిన [illegible] మహారాజాగారి యొక్క [illegible] వమును, గొప్పతనమును చాటుచున్నది.

## విలేఖకులకు సూచన

౧. జోయినపల్లి విలేఖరి- మీకు మీ వెలమ సోదరుల (సోదరస్వామము) [illegible] చర్యల నిరూపించి రుజువు చేయగలరా?

౨. కోడేరు గ్రామము విలేఖకులు

ముగ్గురు విలేఖకులు పై గ్రామ వార్తలు వ్రాసినారు. కాగితమునకు రెండు ప్రక్కల వ్రాయుటతో తృప్తి జెందక అంచులలో సందు దొరకిన చోట్లలో చిన్నగా వ్రాసినారు. మేము కాగితమున కొకప్రక్క వలతుగానున్నగా విశదముగా వ్రాసిన పత్రికల [illegible] మవారము.

౩. దాసుగారి [illegible]

౪. మాదిదాన సాంప్రదాయ విజృంభణ కోలాహల విషయము :—

యీ రెండు వ్యాసములు మాకు ప్రకటనకొచ్చి వ్యాసకర్తలు ము దించికొనినారు. మేమీ వ్యాసముల కుత్తర వాదులము కాము. మాకేమియు సంబంధము లేదు.

(గో. ప. సం.)

---

## దీని భావమేమి తిరుమలేశ

## గణ్టి సిప్సాక్ ౪౩

[illegible]

నేటికి ౧౮౮ దినములైనది.

---

## గోలకొండ పత్రిక

[illegible] నామ సం॥ శ్రావణ [illegible]

శనివారము

## వితంతూద్వాహ శాసనము

ఒకవారము దినముల క్రిందట మన ప్రభుత్వ శాసనసభలో రెండేండ్లనాడు [illegible] కేశవరావు గారిచే ప్రతిపాదింపబడిన వితంతూద్వాహ శాసనము చర్చకువచ్చి మరల కొన్ని మాసములవరకు అవిచేయబడియున్నది. కొందరు హిందువులు శాసనసభలో సనాతన సభ్యుడు అనగా వితంతూ వివాహ ప్రతికూలుడగు పూర్వాచార పరాయణుడగు సభ్యుడు లేడనియు ఈ విషయములో నుండుటవసరమనియు అధికారులతో విన్నవించుకొనగా ఇప్పుడుండు హిందూ సభ్యులందరును సనాతనులేయని జవాబు దొరకెను. ఈ జవాబు చాల సమంజసముగా నున్నది. హిందువులలో సనాతనుడు గానివాడెవ్వడు? సనాతన ధర్మమనగా ప్రాచీనమై శాశ్వతముగానుండు ధర్మమని యర్థము. హిందూమతము ప్రాచీనము, శాశ్వతము [illegible] [illegible]. ఇక [illegible] వీరు సనాతనులా అధునాతనులా యని నిర్ధారించి [illegible] శాస్త్రములనే [illegible] లకు ప్రబలముగా సన్నిహితమై యున్నవి. ఎవరికి దొరకిన శాస్త్ర ప్రమాణములు [illegible] పైగా నీ హిందూ సభ్యులే మైన ఆర్యసమాజము [illegible] కలసినవారని చూచిన [illegible] లేదు. నిజమాలోచించిన ప్రస్తుతము శాసన సభ్యులు చాలమంది పూర్వాచారులే. అటుకాకున్నవారు తమ తమ యిండ్లలో వివాహములను అన్యజాతీయులతో నేలగావించ లేదు. సనాతనులమని చెప్పికొనువారి కంతెగాఢమగు భక్తి హిందూమతము నెడకలదో నడతకన్న హెచ్చుకాకున్నను అంతమాత్రమైనను నీ సభ్యులకు కలదని గంటవాయించి చెప్పవచ్చును.

ఇక అసలు విషయము విచారింతము. ఈ శాసనము చేయుటకు సర్కారును సంశయము మన ప్రభుత్వమువారిని బాధించుచున్నదో యేమో? అట్టి సంశయమునకు తావు [illegible] యెన్నియో మారులు తెలిపియుంటిమి. హిందువులలో పూర్వాచారుల పలుకుబడి లెక్కజమాలేనిదై పోయినది. ఆంధ్రదేశమందు మేమెరిగినంతవరకు నగరములందేకాక పల్లెలందును పూర్వాచారులకు పలుకుబడిలేదు. జోగిపేట, దేవరకొండవంటి పల్లెప్రదేశములలో ఆంధ్రమహాసభలందు వేలకొలది పల్లెజనులుకూడి యుండగా నీ వితంతూ తీర్మానము ప్రవేశపెట్టగా నించుమించు అందరును సంగీకరించిరి. దేవరకొండలో శాసన ప్రతికూలులు డొకడొక్కడే తప్ప తక్కినవారెవ్వరును ప్రతికూలత చూపకపోవుట చూడ ధర్మవీర వామనాచారులవంటివారే ప్రతికూలముగా సభా వేదికపై నిలుచుండి తమ యావచ్ఛక్తిని వినియోగించి శాస్త్రములను తెచ్చుకొని యుక్తిని ప్రయోగించి మాట్లాడినను తుదకొక్కరైన పాపమని శాసన ప్రతికూలముగా చేయెత్తరాదా! ఎత్తలేదు! ఇందువలన దేశము సంస్కారమునకు పరిపక్వమైనదని యర్థము.

మరియు ఈ శాసనము హిందూ ధర్మశాస్త్రముల కు విరుద్ధమున్నదని వాదించిరి. దీని వలన హిందూ ధర్మము తలక్రిందులగును. సలవ "ధర్మవిరుద్ధము,, గా వివాహమాడిన వితంతువుల సంతతికి వారసత్వపుహక్కులనే యిది స్థిరపరచుచున్నది. అదికాని యీ శాసనము చేసినంతమాత్రమున హిందూ వితంతువులందరిని మునలిముదుకవారితో సహా పట్టిపట్టి పెండ్లిచేయవలసివచ్చునని సంభవించదు. స్వయముగా చేసికొన్న వితంతువులనుపూర్వాచార సంఘములో నుంచుకొనవలెనని నిర్బంధించుటలేదు. ఇష్టములేనివారు అట్టివితంతులను వారి [illegible] వారిసంతతిని, వెలిబెట్ట [illegible] వచ్చును.

ఇంతేకాక బ్రిటిషు ఇండియా గవర్నమెంటు అయిన మహాసంక్షోభము ౧౮౫౭ క్రీ. శ. లో దేశమందు ఆంగ్లేయులపై జనులకు క్రోధము హెచ్చుగా నుండినపుడే బ్రిటిషు ప్రభుత్వమువారు జంకు గొంకు లేక ఈ శాసనము గావించిరి. ఈ ౭౧ ఏండ్లలో బ్రిటిషు ఇండియాలో నీశాసనము వలన సనాతన ధర్మము మంటగలియలేదు. నీటగలియలేదు. కావుననే గతమాసమందు స్వరూపగారు హైకోర్టులో నుపన్యసించుచు సాంఘిక శాసనముల చేసిన బ్రిటిషు ప్రభుత్వ ధైర్యమును ప్రశంసించిరి.

కొందరు హిందూమహమ్మదీయులు స్తోత్రములిట్లు సాధింతురు "మనరాష్ట్రములో హిందూ భాయీలీ

శాసనమును కోరరు [illegible] దఖలిచ్చుట మన [illegible] ప్రభుత్వమువారు ఇచ్చగించరు. హిందువులందరును ఏకవాక్యముగా కోరిననే యీ శాసనము చేయవలయును,,

ఈ వాదము నిస్సారము. [illegible] ఒయటమొకటి, చెప్పుట యిట్టిదేదైయుండును, మన ప్రభుత్వమువారు "దస్తూరుల్ అమల్ [illegible] దారొదెసతీ" అనగా సహగమనమును నిరోధించు శాసనమును ౧౨౬౭ హిజిరీ నాడే గావించిరి. అనగా ౭౮ సంవత్సరముల క్రిందటనే యీ శాసనమును గావించిరి. ఈ శాసనము బ్రిటిషు యిండియాలో చేసిన కొలదికాలములోపలనే మన రాష్ట్రమందును గావింపబడెను. ౭౮ ఏండ్లనాడు మన రాష్ట్రములో సనాతనులుండిరో లేదో? ఈ సనాతనులను సహగమనముండవలెనా లేదా సెద్దనవిచారించి వదలుండవలెనని అనేకులు శాస్త్రవచనములతో సహా వాదించిన విచిత్రము గాదు. వితంతువును కుజుట్టుకోయుమ: యేశాస్త్రమునందుండిన దానికి నత్తి నమూలముగా గౌరవించుటే యనియర్థమని చెప్పు శాస్త్రవాదులు సహగమనము మంచిదని చెప్పరా? మా యభిప్రాయమున నొకరీతి సహగమన ముండవలెను. వితంతు వివాహము కోరు స్త్రీకి అనుజ్ఞనీయక [illegible] యావజ్జీవము హింసచేయుటకు మారుగా భర్తవెంటనే యొకే మారు సహించిన పీడానివర్తి కాగలదు.

మొత్తముపై మేము చెప్పబోయునదేమన మన ప్రభుత్వమువారు ౭౮ ఏండ్లనాడు "సతి" శాసనము గావించినట్లుగానే నేడును వితంతూద్వాహ శాసనమును గావించి యనాథలైనట్టి హిందూ వితంతువులకు సాయపడవలయునని గాక.

---

### హైదరాబాదు పరిసరస్థలములోపల మకాము చేయకూడదు

---

#### జేమ్సుస్ట్రీటు హాలులో బహిరంగ సభ

శ్రీ నైజాం ప్రభుత్వమువారు [illegible] పరిసరస్థలములోపల [illegible] సికింద్రాబాదు [illegible] మకాము చేయ [illegible] ఫర్మానాతో [illegible] ప్రజలకు మిగుల [illegible] కలిగించెను. [illegible] ఆధికారులను [illegible] శ్రీ నైజాం ప్రభుత్వమువారికిని [illegible] సికింద్రాబాదులో [illegible] బహిరంగసభ [illegible] అధ్యక్షత వహించిరి.

[illegible] శ్రీ [illegible] శ్రీ నైజాం [illegible] ప్రజలకు [illegible] ఉపన్యసించిరి.

[illegible] శ్రీ నైజాం [illegible] ఉపన్యసించిరి. శ్రీ నైజాం [illegible] శ్రీయుత బాజీకృష్ణారావు గారు [illegible] బడెను.

శ్రీయుతులు [illegible] నడిపిరి.

[illegible] శ్రీయుత [illegible] సూచించిరి. [illegible]

## స్థానిక వార్తలు

### వకీళ్లపై చర్యతీసికొనుట

శుక్రవారములో పత్తిఖత్తా లూకాదార్ పోలీసుగారు ప్రాణాపాయస్థితిలో ఉన్నారు అత్రాఫ షిప్పాగారిమీదను. పత్తిజిల్లా మేజిస్ట్రేటుగారు ప్లీడరగు మౌల్వీ కియాజ్ అలీబేగ్ గారి మీదను చర్యలు జరిపిరని తెలియుచున్నది.

### స్థానిక వార్తలు

